Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com   శనివారం 08 మార్చి 2025   సంపుటి :2   సంచిక: 164   హైదరాబాద్   పేజీలు: 8   రూ.3/-




# కక్షతీర్చుకునే ప్రయత్నం

- దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు
- డీ లిమిటేషన్‌తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు
- దక్షిణ భారతంలో బిజెపికి 29 ఎంపి సీట్లే
- ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్షతీర్చుకునే ప్రయత్నం
- ఇండియా టుడే కాన్క్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

2 లో



# గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం

## మహిళా రక్షణలో పాల్గొననున్న ప్రధాని మోడీ

**గాంధీనగర్,మార్చి7(తెలంగాణ వీణ):**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమెన్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే ఈ కార్యక్రమంలో కేవలం మహిళా పోలీసు సిబ్బందితో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక వరకూ ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కేవలం మహిళా పోలీసులే పహరా కాయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి భద్రత కల్పించేవారిలో ఐపీఎస్ అధికారుల నుంచి కానిస్టేబుళ్ల వరకూ 2,300 మందికి పైగా మహిళా పోలీసులు ఉంటారని మంత్రి తెలిపారు. అందులో 2,100 మందికిపైగా కానిస్టేబుళ్లు, 187 మంది ఎస్సైలు, 61 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 16 మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డీజీపీ ఉంటారని మంత్రి వివరించారు. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి, హోంశాఖ కార్యదర్శి అయిన నిపుణా తోరావణే భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదో అరుదైన రికార్డు కానుందని కూడా పేర్కొన్నారు.



# మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన

## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

### వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు

### మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి7(తెలంగాణ వీణ):**

త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 2 లో

ప్రభుత్వం ఆధ్వర్యంలో

# నేడు అఖిలపక్ష భేటీ

- ప్రజాభవన్ వేదికగా భట్టి అధ్యక్షతన సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న సిఎం రేవంత్
- కిషన్ రెడ్డి, బండి తదితరులను ఆహ్వానించిన భట్టి



2

నాసా వ్యోమగామలను భూమ్మీదకు

# తీసుకువస్తాం

## మస్క్‌కు బాధ్యత అప్పగించానన్న ట్రంప్

**వాషింగ్టన్,మార్చి7(తెలంగాణ వీణ):**

నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లను త్వరలో భూమి మీదకి తీసుకువస్తామని అమెరికా అధ్యక్షులు ట్రంప్ ప్రకటించారు. వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు 9 నెలలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఆ ఇద్దరు వ్యోమగాములు తిరిగి వచ్చినపుడు, వారిని పలకరించడానికి తాను సిద్ధంగా ఉంటానని ట్రంప్ అన్నారు. ఓవల్ ఆఫీసులో గురువారం కీలక ప్రకటన చేశారు. 'మేము మిమ్మల్ని ప్రేమిస్తున్నాం. తీసుకువెళ్లడానికి వస్తున్నాం' అని వ్యోమగాములకు సందేశం పంపామని అన్నారు. వారిని భూమిపైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు. వ్యోమగాములను సురక్షితంగా భూమిపైకి తీసుకువచ్చే బాధ్యతను ఎలన్ మస్క్‌కు అప్పగించినట్లు తెలిపారు.



తమిళనాడు సిఎం

# స్టాలిన్ చొరవ

### పునర్విభజన పోరాటం కోసం జెఎసి

### వివిధ రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసిన స్టాలిన్

**న్యూఢిల్లీ,మార్చి7(తెలంగాణ వీణ)**

వచ్చే ఏడాది లోక్‌సభ పునర్విభజన జరగనున్న వేళ తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా నియోజకవర్గాల పునర్విభజనపై జేఏసీ ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నారు.



మిగతా 2 లో

కళ్లెదుట జలదోపిడీ జరుగుతున్నా

# స్పందించరా..?

## ఇంత మొద్దునిద్ర సీఎంను

## నేనెప్పుడూ చూడలేదు : హరీశ్‌రావు



2



2

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలపై కేసీఆర్ సమీక్ష

- ఏప్రిల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం
- పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## మహిళలకు అగ్రాసనంతోనే అభివృద్ధి !

ఏటా ప్రపంచ మహిళా మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నా..భారత్‌లో మాత్రం ఇంకా మహిళా సాధికారత రావడం లేదు. మహిళను విలాసవస్తువుగానే చూస్తున్నారు. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా..సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వ మే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందన డంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. మహిళల రక్షణకు మరిన్ని కఠిన చట్టాలు తీసుకుని వస్తే తప్ప వారికి రక్షణ కల్పించలేం. హత్యలు, అత్యాచారాలు నిరోధానికి పాలకులు కఠినంగా వ్యవహరించడం లేదు.మహిళలను గౌరవించే మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సిందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. మహిళా బిల్లును ఆమోదించినా..అది అందని ద్రాక్షగా మిగిలింది. జనాభా లెక్కల సేకరణ తరవాత డీ లిమిటేషన్‌తో దానికి లంకె పెట్టారు. దీంతో మరో రెండుమూడేళ్లు వేచిచూడక తప్పదు. ప్రధానంగా మహిళలకు ఉద్యోగ,ఉపాధి హామీల్లో పెద్దపీట వేయాలి. అలాగే వారికి ఉచిత విద్యను అందచేయాలి. ఉన్నత చదువులకు వెళ్లే వారికి వడ్డీరహిత రుణాలు అందించాలి. మహిళా సదస్సులు నిర్వహిస్తూ....మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కకనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ప్రత్యేకంగా ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. తక్షణం మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ది పొందానలన్న బిజెపి ఎత్తుగడ మాత్రం ఫలించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుంటున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. చట్టసభల్లో కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉంటే బాగుండేది. కానీ అలా జరగడంలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకుంటున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే అత్యాచారం చేయడమే లక్ష్యంగా మృగాళు చెలరేగి పోతున్నారు. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగ దొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు. వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో . . బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి. మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్యా,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది. అలాగే మహిళల పట్ల అకృత్యాలకు పాల్పడే మృగాళ్లను కఠినంగా శిక్షించాలి. అవసరమైతే ఉరిశిక్షలకు కూడా వెనకాడరాదు.

# ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్షతీర్చుకునే ప్రయత్నం

**న్యూఢిల్లీ,మార్చి7తెలంగాణ వీణ:**

దక్షిణాది రాష్ట్రాపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్లు డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ది జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫ్రాస్టక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

మొదటిపేజీ తరువాయి

## మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన

ఈ సందర్భంగా బిజెఇప కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు.. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## కళ్లెదుట జలదోపిడీ జరుగుతున్నా స్పందించరా..?

**హైదరాబాద్,మార్చి7(ఆర్ఎన్ఎ):**

కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం తీసుకెళ్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి కళ్లుండి చూడలేకపోతున్నారని, ఇలాంటి మొద్దునిద్ర సీఎంను నేనెప్పుడూ చూడలేదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీల కృష్ణా నీళ్ల తరలింపు కోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర చేస్తుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. బనకచర్ల ద్వారా గోదావరి వరద జలాలనే తీసుకువెళ్తున్నాం, తెలంగాణకు నష్టం లేదు అని ఏపీ నీళ్ల మంత్రి అంటే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ మౌనం వహించడం వెనుక అంతర్యమేంటని ప్రశ్నించారు. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉందన్నారు. గోదావరి, కృష్ణా నీటిలో తెలంగాణ వాటాను ఏపీ ఇష్టారాజ్యంగా తరలలించే కుట్రలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఉత్తం కుమార్ రెడ్డి సహా ఒక్క నాయకుడికి పట్టింపు లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. "బనకచర్ల తో తెలంగాణకు ఏమి నష్టం" అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా మాట్లాడి మూడు రోజులైనా ఒక్కరూ గట్టిగా స్పందించలేదు. తెలంగాణ నీటి ప్రయోజనాలు ఈ సర్కారుకు పట్టవా అక్రమంగా నీటిని తరలించుకు పోతుంటే మొద్దు నిద్రలో ఉంటారా..? చంద్రబాబును అడ్డుకునే ధైర్యం, కేంద్రాన్ని అడిగే దమ్ము కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు లేదా? చంద్రబాబుతో బీజేపీ, రేవంత్ దోస్తీ చేస్తూ తెలంగాణను మోసం చేస్తారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. బాబు, రేవంత్, బీజేపీ మధ్య లోపాయికార ఒప్పందం ఏమిటి? బిఆర్ఎస్ పార్టీ గొంతెత్తినా మీకు చలనం కలగదా? కాంగ్రెస్, బిజెపి తీరు తెలంగాణ తాగు, సాగు నీటి రంగానికి గొడ్డలి పెట్టుగా మారుతున్నది. తెలంగాణ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ పడుతున్న ఆరాటం మీకు ఎలాగూ అర్థం కాదు, కనీసం మీడియాలో వస్తున్న కథనాలను చూసైనా కదలండి. ఇప్పటికైనా ఏపీ ప్రభుత్వ జల దోపిడీని అడ్డుకోండి. కేంద్రాన్ని నిలదీయండి. రేవంత్ సహా బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనం వీడండి! అని హరీశ్‌రావు సూచించారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

**హైదరాబాద్,మార్చి7తెలంగాణ వీణ:**

పార్లమెంట్ మలివిడత సమావేవ్శాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెండింగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎంపిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపించింది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు.అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరుగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. పార్లమెంటులో తెలంగాణ నుంచి బిజెపికి 8, కాంగ్రెస్‌కు 8మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అలాగే ఎఐఎం నుంచి అసదుద్దీన్ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిఆర్ఎస్‌కు కేవలం రాజ్యసభలో మాత్రమే సభ్యులు ఉన్నారు.

మొదటిపేజీ తరువాయి

## తమిళనాడు సిఎం స్టాలిన్ చొరవ

ఈ నేపథ్యంలో ఈ అంశంపై వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలకు సీఎం స్టాలిన్ శుక్రవారం లేఖ రాశారు. ఈ జేఏసీలో తమ పార్టీ అభ్యర్థులను సూచించాలని ఆ లేఖలో సీఎంలు, మాజీ సీఎంలకు ఆయన సూచించారు. అలాగే మార్చి 22 వ తేదీ చెన్నయిలో ఈ జేఏసీ తొలి సమావేశం జరగనుందని ఆ లేఖలో సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. అదే విధంగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆ లేఖలో వారికి సీఎం స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఏపీ, తెలంగాణ, కేరళ, కర్నాటక, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులకు ఆయన ఈ లేఖలు రాశారు. ÷రిళిక్‌సభ స్థానాల పునర్విభజనతో దక్షిణాదిలో ఆ స్థానాల సంఖ్య తగ్గనున్నాయని.. అలాగే ఉత్తరాధిలో వాటి సంఖ్య గణనీయంగా పెరగనున్నాయంటూ ఓ ప్రచారం అయితే వాడి వేడిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు తమిళనాడులో ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని.. పునర్విభజన అనంతరం వాటి సంఖ్య 31కి చేరుతోందంటూ సీఎం స్టాలిన్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో తమిళనాడు 8 లోక్ స్థానాలను0 కొల్పోనుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందులోభాగంగా మార్చి తొలి వారంలో ఈ అంశంపై చర్చించేందుకు చెన్నయిలో అఖిల పక్ష సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరయ్యాయి. కానీ బీజేపీ మాత్రం ఈ సమావేశానికి డుమ్మా కొట్టిన విషయం విదితమే. మరోవైపు సీఎం స్టాలిన్ చేసిన ఈ కీలక వ్యాఖ్యల నేపథ్యంలో ఆ మరునాడే కోయంబత్తురు పర్యటనకు వచ్చిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. పునర్విభజన అనంతరం దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గించే ప్రయత్నం అయితే ఏమీ జరగదని ఆయన కుండబద్దలు కొట్టారు. అంతేకాదు.. ప్రధాని మోదీ సైతం ఇదే అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదీకాక మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలంటూ విభజించే ప్రయత్నం చేస్తుందంటూ గత కొద్ది రోజులుగా ఓ వాదన సాగుతోంది. అంతేకాకుండా.. ఉత్తరాదిలో లోక్ సభ స్థానాలను పెంచడం ద్వారా.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం చేస్తుందనే విమర్శలు సైతం వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఏంకే స్టాలిన్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారనే ఓ చర్చ అయితే సాగుతోంది.

మొదటిపేజీ తరువాయి

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకులపై కేసీఆర్ సమీక్ష

**హైదరాబాద్,మార్చి7తెలంగాణ వీణ:**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.


తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# రాష్ట్రం లో అధికారం లోకి వస్తామని బండి సంజాయ్, కిషన్ రెడ్డి కలలు కంటున్నారు

## దేవరకద్ర ఎమ్మెల్యే , మధుసూదన్ రెడ్డి కామెంట్స్

**తెలంగాణా వీణా హైదరాబాద్**

ఎమ్మెల్సీ ఎన్నికల రిజల్ట్స్ చూసి బీజేపీ నేతలు సంకలు గుద్దుకుంటున్నారని,రాష్ట్రంలో అధికారంలో కి వస్తాం అని కిషన్ రెడ్డి, బండి సంజయ్ పగటి కలలు కంటున్నారని, ఈ కలలు వాస్తవం కాదని దేవకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కామెంట్ చేశారు. గాంధీ భవన్ లో ఆయన మీడియా తో మాట్లాడుతూ,ఇంకా పది ఏండ్లు తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది.లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా రెండు,మూడు సీట్లు కూడా బిజెపి కి రావన్నారు.రాష్ట్రనికి రావాల్సిన నిధులను రాకుండా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు అడ్డుపడుతున్నారన్నారు.తెలంగాణ నిధులు రాకుండా అడ్డుపడుతున్న ద్రోహులు,కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు ప్రజలే బుద్ది చెప్తారని, ఎమ్మెల్యే ఎన్నికలు మేము పెద్దగా పట్టించుకోట్లేదన్నా రు.మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలిచిందుగతంలో ఏపీలో బిజెపి 8ఎమ్మెల్సీ లు గెలిచారుఏపీలో బిజెపి అధికారంలోకి వచ్చిందా?అని ప్రశ్నించారు.2018 ఎన్నికల్లో బిజెపి 103 సీట్లలో డిపాజిట్ కోల్పోయిందని,2023 లో 68 స్థానాలలో డిపాజిట్ రాలేదన్నారు.బిఆరెస్ నేతల కేసులను కాపాడుతూ బిజెపి లబ్ది పొందుతుందన్నారు.బిఅరెస్ తో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని బిజెపి రెండు ఎమ్మెల్సీ లు గెలిచిందికాంగ్రెస్ చేస్తున్న మంచి పనులను తప్పుడు ప్రచారం చేస్తున్నారని,ఏరోజు బిజెపి ఎంపీలు తెలంగాణ నిధుల గురించి మాట్లాడలేదన్నారు.తీన్మార్ మల్లన్న అన్ని అపద్దాలు మాట్లాడుతున్నాడని,పబ్లిసిటికోసం లిక్కర్ డాన్ కవిత సీఎం రేవంత్ రెడ్డి పై మాట్లాడుతుందన్నారు.



# అర్ యం పి , పి యం పి ల పై టీ జి యం సి దాడులు వెంటనే అపాలి...

## పారామెడికల్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఉక్కుల అశోక్

**తెలంగాణ వీణ / ఉప్పల్**

నిన్న రంగారెడ్డి జిల్లా జిల్లెలగూడ గ్రామంలో అర్ యం పి, పి యం పి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లపై టీజీఎంసీ దాడుల నేపథ్యంలో ఈ రోజు ఉదయం జిల్లెలగూడ గ్రామంలో తోటి అర్ యం పి, పి యం పి లను పరామర్శించినా తెలంగాణా కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ గారు మరియు సభ్యులు ఉక్కుల అశోక్ గారి బృందం ఆధ్వర్యంలో జిల్లెలగూడ గ్రామంలో పేదప్రజలకు ప్రాథమిక వైద్యం అందిస్తున్న తోటి అర్ యం పి, పి యం పి లపై ఈ విధంగా దాడులు చేయడం ద్వారా పేదప్రజలకు మేలుకన్న వారికి నష్టమే ఎక్కువ జరుగుతున్నది కావున మరుమూర్ల గ్రామంలో ఉన్న ప్రాంతాలలో వైద్యులు అందుబాటులో లేకపోవడం మరియు వారికి రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న వారికి నాతోటి అర్ యం పి, పి యం పి లు 24 గంటలు వారికి అందుబాటులో ఉండి వారికి ప్రాథమిక వైద్యం అందించడం జరుగుతుంది కానీ రాష్ట్రంలో కేవలం హైదరాబాద్ లో మాత్రమే వైద్యులు అందుబాటులో ఉన్నారు వారు కేవలం కార్పొరేట్ ఆసుపత్రులలో మాత్రమే వైద్యం అందిస్తున్నారు కానీ వారు మారుమూర్ల గ్రామంలో ఉన్న పేదప్రజలకు వైద్యం చేయడం లేదు టీ. జి. యం. సి వాళ్ళు కేవలం ఒక హైదరాబాద్ లో మాత్రమే కాకుండా అన్ని ప్రాంతాలలో కూడా వైద్యం కోసం వైద్యులను నియమించి వారికి వైద్యం అందించాలని కోరుకుంటున్నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మరుమూర్ల అన్ని



ప్రాంతాలలో ఉన్న పేద ప్రజలకు వైద్యం అందించే తోటి అర్ యం పి, పి యం పి లపై ఈ విధంగా టీజీఎంసీ దాడులు చేయడం సరికాదు అన్నారు అర్ యం పి, పి ఎం పి వైద్యుల ఆత్మ గౌరవ సభ ఏర్పాటు చేసిన గత నెలలో తెలంగాణ రాష్ట్రంలో మారుమూర్ల ప్రాంతాలలో పెదపజలకు ప్రాథమిక వైద్యం అందిస్తున్న తోటి అర్ యం పి, పి యం పి లపై టీ. జి. ఎం. సి దాడుల గురించి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ తో చర్చించడం జరిగింది వారు కూడా సానుకూలంగా స్పందించారు మీకు అతి త్వరలోనే కమ్యూనిటీ పారామెడిక్ ట్రైనింగ్ ఇస్తాన్నని అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి గారు హామీ ఇచ్చిన జి ఓ ఆధారముగా ఈ ప్రభుత్వము కూడా ఒక కమిటీ వేసి ఒక కొత్త జి ఓ ను ఏర్పాటు చేస్తుంది అని హామీ ఇవ్వడం జరిగింది కావున తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మరోసారి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు గౌ,,శ్రీ..దామోదర రాజనర్సింహ గారిని కలిసి టీ.జి.ఎం.సి దాడుల పట్ల చర్చించి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది కావున తెలంగాణ రాష్ట్రం లో ఉన్న ప్రతి అర్ ఎమ్ పి , పి యం పి వైద్యుడు భయ భ్రాంతులకు గురికాకుండా ఉండాలి వారికి మన సంఘము తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటాను అని అన్నారు ఈ కార్యక్రమములో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పీటర్, యాచారం మండల అధ్యక్షుడు మంద మహేందర్, నాయకులు వహీద్,రవి,రమేష్ తదితరులు పాల్గొన్నారు




# నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిని జ్ఞాపకతో సత్కరించిన ఏం.ఆర్ ప్రవీణ్ కుమార్

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి నివాసంలో జరిగిన ఇఫ్తార్ విందులో పలువురు కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సోదరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం.ఆర్ ప్రవీణ్ కుమార్ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి,టీటీయూసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిలకు దంపతులకు జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేతికార్ సురేష్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



# అవార్డు అందుకున్న సీఐ గడ్డం మల్లేష్

**తెలంగాణ వీణ**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ గడ్డం మల్లేష్ శుభాకాంక్షలు తెలియజేసిన జీడిమెట్ల పోలీస్ సిబ్బంది ఢిల్లీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ వార్ ఏర్పాటుచేసిన స్మార్ట్ పోలీసింగ్ అవార్డులు భాగంగా అవార్డు అందుకున్న సీఐ గడ్డం మల్లేష్ తెలంగాణ రాష్ట్రం ఎస్సై సీఐ కానిస్టేబుల్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు





# గుండెపోటుతో మరణించిన కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం ఇప్పించిన

## -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు

## శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

**తెలంగాణ వీణ**

శేర్లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లో కట్టెల మండిలో గత కొన్ని సంవత్సరాలుగా కట్టెల మండి ఓనర్ శ్రీనివాస్ దగ్గర శ్రీకాకుళానికి చెందిన కార్మికుడు దుర్యోధన అక్కడ పని చేయడం జరుగుతుంది... కట్టెల మండిలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు గుండెపోటు రావడంతో దుర్యోధన అనే కార్మికుడు మరణించడం జరిగింది... మరణించిన కార్మికుడు దుర్యోధన కుటుంబ సభ్యులకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని వాళ్ళ కుటుంబ సభ్యులు, బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ను ఆశ్రయించారు.. వెంటనే స్పందించిన రవిసింగ్ మియాపూర్ కట్టెల మండి ఓనర్ శ్రీనివాస్ దగ్గరికి వెళ్లి చనిపోయిన దుర్యోధన కుటుంబానికి ఏలాంటి ఉపాధి లేకపోవడంతో కుటుంబ సభ్యులకు ఎలాగైనా తగిన ఆర్థిక న్యాయం జరగాలని ఆ కుటుంబానికి, మూడు లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది.. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..




# మహిళలు ఉన్నత శిఖరాలు ఎదగాలి

## : ప్రముఖ సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి

**తెలంగాణ వీణ, చేగుంట**

చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అయిత పరంజ్యోతి మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు కాబట్టి మహిళలు చదువుకున్నప్పుడే దేశాభివృద్ధి చెందుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంఈఓ నీరజ, ఏ పి ఓ శ్వేత, ఏ పి ఏం లక్ష్మి నర్సమ్మ,మహిళా ఉపాధ్యాయులు రాధా, రమా,రమాదేవి, సరస్వతి ,భవాని,శ్రీవాణి,రేఖ , ఉమా విజయలత, మండల మహిళా ఉద్యోగాలు పాల్గొన్నారు





# లింగ వివక్షకు దూరంగా మహిళ

## వారిని సమానంగా ముందుకు నడిపించాలి

## లింగవివక్ష లేని సమాజమే లక్ష్యం !

**న్యూఢిల్లీ,మార్చి7తెలంగాణ వీణ**

1975వ సంవత్సరం నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించటం ప్రారంభించింది. అంతే కాదు, ప్రతి ఏటా ఏదో ఒక ఇతివృత్తం అంటే థీమ్‌తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అంతర్జాతీయ మహిళా సమానత్వం 2025 థీమ్‌గా నిర్ణయించారు. అంటే లింగ వివక్ష లేకుండా ముందుకు సాగడం అన్నది ఈయేటి సంకల్పంగా ప్రకటించారు... స్త్రీలు సాధికారత పొందాలంటే వారి ఆకాంక్షలకు సమాజం ఆమోదం తెలపాల్సిందే. ఒక స్త్రీ అంటప్రెన్యూర్ కావాలనుకున్నా, పెద్ద పెద్ద సంస్థల్లో నాయకత్వ స్థానానికి ఎదగాలనుకున్నా, కాన్పు సమయంలో బ్రేక్ తీసుకుని నాలుగైదేళ్ల తర్వాత తిరిగి తన ఉద్యోగం చేయాలని అనుకున్నా, పెళ్లి తర్వాత పై చదువులకు వెళ్లాలను కున్నా, గృహిణిగా ఉంటూ ఇంటిపట్టునే ఏదైనా పనిచేసి సంపాదించాల నుకున్నా వారికి అడ్డుగా నిలవకపోవడమే చేయవలసింది. ఒక అధ్యయనం ప్రకారం స్త్రీలు తమ సంపాదనలో 90 శాతం కుటుంబం కోసం ఖర్చు పెడతారు. పురుషులు నలభై,యాభై శాతం ఖర్చు పెడతారు. స్త్రీలు సాధికారత పొందడం అంటే తాము ఏం చేసినా పడి ఉంటుందనే భావన నుంచి పురుషులను బయట పడేయడం అని అర్థం చేసుకోవాలి .అభివృద్ధి విధాన రూపకల్పనకు సంబంధించి నిర్ణయం తీసుకునే ప్రక్రియలో మహిళలను ఆర్థికంగా భాగస్వాములుగా ఎలా చేయవచ్చో థీమ్ హైలైట్ చేస్తుంది. భవిష్యత్ వైపు అడుగులు వేయాలంటే మహిళలను ముందుకు తీసుకుని వెళ్లడంతో పాటు, లింగవివక్ష లేకుండా చేయాలి. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా ....అన్న ఆర్యోక్తిని మననం చేసుకోవడం నిరంతరంగా సాగాలి. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందు కొంటారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైననూ ఫలించవు అని మన సంస్కృతి తెలుపుతుంది. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో, ఎక్కడ స్త్రీలను దేవతగా భావించి పూజి స్తారో, అక్కడ సర్వసంపదలూ ఉండడమే కాక రథ, గజ, తురగ పదాదులతో కూడిన లక్ష్మీ దేవి అచంచలయై నిలబడుతుంది. విప్లవాత్మక మార్పుల కోసం అడుగు వేయాలని తెలిపింది. మహిళల పురోగతిని నిరోధించే సాంస్కృతిక, చారిత్రక, సామాజిక–ఆర్థిక అవరోధాల అడ్డును తొలగించాలనేది ఈ థీమ్ ముఖ్య ఉద్దేశ్యం.స్త్రీలు సాధికారత, ఆర్థిక స్వావలంబన పొందాలంటే ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి. ముఖ్యంగా దిగువ, మధ్యతరగతి స్త్రీలకు ఆర్థిక అక్షరాస్యతను కలిగించాలి. వ్యక్తిగత ఖర్చులు, కుటుంబ బడ్జెట్, పొదుపు, ఆదాయం తెచ్చే పెట్టుబడి... వీటి గురించి అవగాహన ఉండాలి. 'మీ జీవితం మీ చేతుల్లో ఉండాలంటే' మీ దగ్గర ఎంత డబ్బు ఉండాలి... అందుకు ఏమి చేయాలో తెలుసుకోవాలి. సొంత ఆస్తి, స్వీయపేరు మీద పాలసీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు, షేర్లు, ఎమర్జన్సీ ఫండ్ కలిగి ఉండటం, డిజిటల్ పరిజ్ఞానం పొంది ఉండటం? అంటే ఆర్థిక లావాదేవీలు ఫోన్‌మీద, కంప్యూటర్ మీద చేయగలిగి వేగంగా పనులు నిర్వర్తించ గలగడం. కుటుంబ సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అనుకుంటే కుటుంబంలో కీలకమైన వాటాదారైన స్త్రీ ఎంత ఆర్థిక సమృద్ధితో ఉంటే దేశ సమృద్ధి అంతగా పెరుగుతుంది. ఉమెన్స్ డే సందేశం అదే. స్త్రీలు సాధికారత ఎప్పుడు పొందుతారంటే ఆర్థికంగా వారు స్వేచ్ఛ పొందినప్పుడు. స్త్రీలకు సామాజికంగా, కుటుంబ పరంగా హక్కులు ఉంటాయి. అయితే ఆ హక్కులను దక్కించు కోవాలంటే వారికి ఆర్థిక ఆత్మవిశ్వాసం ఉండాలి.'ఎవరో ఒక అయ్య చేతిలో పెట్టడానికి' అనుకునే తల్లిదండ్రులు, భర్త సంపాదన వల్ల మాత్రమే ఆమె బతకాలనుకునే తల్లిదండ్రులు ఆమె చదువును నిర్లక్ష్యం చేయడం గ్రామీణ భారతంలో నేటికీ జరుగుతూనే ఉంది. ఆడపిల్లకు ఆస్తిపాస్తులు ఇచ్చినా చదువు వల్ల వచ్చే, ఆమెకై ఎంచుకునే ఉపాధి నుంచి వచ్చే సంపాదన కలిగించే ఆత్మవిశ్వాసం వేరు. స్త్రీలను 'అదుపులో ఉంచడం' అంటే వారిని ఆర్థిక వనరుల నుంచి దూరంగా పెట్టడమే. కుటుంబపరంగా, సామాజికంగా తన జీవితం ఏ విధంగా గడవాలని స్త్రీ ఆశిస్తుందో ఆ నిర్ణయాన్ని వెల్లడించే శక్తి ఆర్థిక స్వావలంబన వల్ల కలుగుతుంది.

# గ్రేటర్ పద్మశాలి మహా సభలను విజయవంతం చేయాలి.

## వారాసిగూడ అధ్యక్షులు బొమ్మ నరేందర్

**తెలంగాణా వీణా హైదరాబాద్**

17వ అఖిల భారత పద్మ శాలి మహా జన సభ ను విజయవంతం చేయాలని వారసి గూడ పద్మ శాలి సంఘం అధ్యక్షులు బొమ్మ నరేందర్ తెలిపారు. వారసి గూడ లోని పద్మశాలి సంఘం సభ్యుల నిద్దేశించి మాట్లాడారు. జనాభ ప్రకారం మాకు రావాల్సిన నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పద్మశాలిలు రాజకీయంగా ముందుకు ఎదగాలని, త్వరలోనే పద్మశాలి లస్కర్ పా ర్లమెంట్ ఏర్పడుతుంది.దీనిలో సికింద్రాబాద్ నియోజ క వర్గం లో రెండు డివిజన్ లలో పోటీకి ప్రయత్నిస్తున్నామన్నారు. వారసి గూడ లో సిరిపురం యాదయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయా లని పద్మశాలి సంఘం కోశాధికారి గోలి జనార్దన్ వివరించారు. 9 న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే పద్మశాలి మహా సభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్ర మానికి ఎమ్మెల్యే లు ఎం పి లు హాజరవుతున్నారని, సభకు హాజరయ్యే విధానం పై మహిళలు పై చర్చలు జరిపారు.సంఘలు కలిసి కట్టుగా పని చేయాలనీ లేని యెడల పద్మశాలి సంఘాలు జీరో అవుతాయాని. జీవితం మొత్తం త్యాగం చేసి. కోర్టుల చుట్టు తిరిగామని బి జె పి రాష్ట్ర ఆదికార ప్రతినిధి ఎనుగంటి రాజు నేత వివరించారు.




# రజకులను ఎస్సీలో చేర్చాల్సిందే

## న్యాయం కోసం ఆ వర్గాలు చూపు

**హైదరాబాద్,మార్చి7(తెలంగాణ వీణ):**

తెలంగాణ ఉద్యమ సమయంలో రజకులను ఎస్సీలలోకి, కాయితీ లంబాడీలు, వాల్మీకి బోయలు, వడ్డెరలను ఎస్టీలలోకి చేరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఇప్పుడా హామీ ఏమయ్యిందని ఆయా వర్గాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ముస్లింల రిజర్వేషన్ల నేపథ్యంలో తమ సంగతేంటని అంటున్నారు. అయితే ప్రస్తుతం ఈ విషయం గురించి పెద్దగా మాట్లాడటం లేదు. తమ సామాజిక స్థితిని మార్చుకోవాలని రజకులు, వాల్మీకి బోయలు, కాయితీ లంబాడీలు, వడ్డెరలు దశాబ్దాల కాలంగా చేస్తున్న పోరాటాల గురించి పెదవి విప్పడంలేదు. సమాజంలో నిజంగా అణగారిన వర్గాల వారిని ఆదుకోవడమే ప్రభుత్వ ఉద్దేశం అయితే ఈ వర్గాలు కోరుతున్న విధంగా వారిని ఎస్సీ, ఎస్టీ జాబితాల్లోకి చేర్చడంపై కూడా అసెంబ్లీలో చర్చించాలని కోరుతున్నారు. అందరి ఆమోదంతో ఈ వర్గాల గురించి కూడా ఒక నిర్ణయానికి రావాలి. సచార్ కమిటీ నివేదిక ప్రభుత్వానికి ఎప్పుడో అందినా గడిచిన మూడేళ్ల కాలంలో దానిని పట్టించుకోకుండా బుట్టదాఖలు చేశారని కొందరు వాదిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ఇప్పుడు కాంగ్రెస్ పాలకలు బిసి రిజర్వేషన్ల గురించి హడావిడి చేస్తున్నారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి పొందాలన్న పథకంతోనే తప్ప సమాజంలో అణగారిన ఆ వర్గాల వారికి మేలు చేయాలన్న ఉద్దేశంతో కాదన్నది వారి అభిప్రాయం. వాస్తవానికి తమిళనాడులో ముస్లింలకు 3.5 శాతం రిజర్వేషన్లు మాత్రమే ఇస్తున్నారు. అలాగే అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలలో లో 80 శాతం రిజర్వేషన్లు ఉన్నాయన్నది ప్రభుత్వవాదన. అయితే ఆయా రాష్ట్రాలలో అత్యధికంగా గిరిజనులే ఉంటున్న కారణంగా రాజ్యాంగంలో ఇచ్చిన వెసులుబాటు మేరకు వారికి ఆ రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. ఇవి కాదనగలమా అని అంటున్నారు. వెనకబాటుకు, సామాజిక వివక్షకు గురయిన అనేక వర్గాలకు కూడా న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ఏప్రిల్ లోగా బిజెపి జాతీయ అధ్యక్షుడి ఎన్నిక: లక్ష్మణ్

**న్యూఢిల్లీ,మార్చి7(తెలంగాణ వీణ):**

ఏప్రిల్ లోపు భాజపా జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పూర్తవుతుందని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస అనేది గత చరిత్ర అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా భాజపా ఎదిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులను పోటీలో పెట్టిన ఏకైక పార్టీ తమదని చెప్పారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న భారాసకు అభ్యర్థులను నిలబెట్టలేని పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసగించిందని విమర్శించారు. ప్రజలను ఆర్థికంగా శక్తిమంతం చేయడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు.

# దేశానికి గర్వకారణం మహిళా క్రీడాకారులు

## భారత కీర్తిపతాకను ఎగరేసతున్నవారు ఎందరో


## త్రిష లాంటి వారికి మరింత ప్రోత్సాహం దక్కాలి

**న్యూఢిల్లీ,మార్చి7(తెలంగాణ వీణ):**

క్రీడా రంగంలో ఇటీవలే తెలంగాణకు చెందిన గొంగడి త్రిష తారాజువ్వలా దూసుకుని వచ్చారు. తన స్వయంకృషితో ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించారు. క్రీడారంగంలో మెరుపులు పూయిస్తున్న ఎందరో మహిళా క్రీడాకారులు భారత కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. సానియా మీర్జా,సైనా నెహ్వాల్, పివి సింధు, మేరీ కోమ్,స్మృతి మందాన వంటి వారు ప్రస్తుత సమాజంలో ఇంకా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. వారు క్రీడారంగంలో చేస్తున్న కృషి భారత ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది. క్రికెట్‌లో కూడా తమకు ఎదురు లేదని చూపుతున్నారు.ఇందులో తెలుగమ్మాయి పివి సింధు ఎన్నో అద్భుతాలతో రాణించి పద్మశ్రీని దక్కించుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణంతో మెరిసిన పి.వి.సింధు కృషి అభినందనీయం. ఆమె ఎలాంటి ప్రోత్సాహం లేకుండానే రాకెట్ పట్టి ఎంతో కఠిన దీక్షతో ఈ దశకు చేరుకుంది.ఈ యజ్ఞంలో ఆమె ఎక్కడా తడబాటుకు గురికాకుండా, ఆత్మస్థయిర్యం కోల్పోకుండా అప్రతిహతంగా ముందుకు సాగిన







తీరు అభినందనీయం. ఇంతటి ఘనకీర్తి సాధించడానికి వ్యక్తిగతంగా ఆమె కష్టపడితే ఆమె కష్టానికి తల్లిదండ్రు లు, కోచ్ పుల్లెల గోపీచంద్ తోడ్పడ్డారు. అయితే ఆర్థికంగా కూడా ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్ షిప్ లో పోటీ పడినా స్వర్ణం గెలవడం సింధుకు మరచిపోలేని అనుభూతిగా మిగిలింది. పక్కా ప్రణాళికతో సిద్ధమై అనుకున్నది సాధించి, విశ్వకిరీటాన్ని అందుకొన్న తొలి భారత క్రీడాకారిణిగా గణుతి కెక్కింది. 'రియో'తో మొదలైన జోరును ఇంకా కొనసాగిస్తున్న సింధు ప్రపంచ టోర్నీ స్వర్ణంతో తన స్థాయిని మరింత పెంచుకుంది. అయితే ఒలంపిక్స్ పట్టికలో మనం ఎప్పుడూ కింది నుంచి ఫస్ట్ ఉండడానికి ప్రయత్నిస్తున్నాం. సింధులాంటి వారు పతకాలు సాధించారంటే అందులో ప్రభుత్వాల ఘనకార్యం ఏమీ లేదు. త్రిష లాంటి వారు దూసుకు వచ్చినా వారి సొంత కష్టమే. కోనేరు హంపి ఇలా ఎందరో ఉన్నారు. వారు తమ సొంతంగా ఆట నేర్చుకుని మన పరవును నిలబెట్టేందుకు ప్రయత్నించారు. నిజానికి ముందునుంచే ప్రభుత్వాలు వీరిని ప్రోత్సహించి ఉంటే బంగారు కొండల్లా మెరిసేవారు. బేటీ బచావో..బేటీ పడావో నినాదంగా మారరాదు. వీరి స్ఫూర్తిగా తీసుకుని ఆడపిల్లలకు క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. ఆడపిల్లల క్రీడలకు, విద్యకు ఉచిత సౌకర్యాలు, మినహాయింపులు ఇవ్వాలి. అలా చేయడం ద్వారా ఎందరినో తయారు చేసుకోవాలి. త్రిష సాధించిన విజయంతో దేశంలో మహిళా క్రికెట్‌కు మరింత ఊపు వస్తుందనడంలో సందేహం లేదు. సైనాకు తోడు సింధు, కశ్యప్, జ్వాల, అశ్విని లాంటి క్రీడాకారిణులు కూడా ప్రపంచ స్థాయికి ఎదగడంతో రాకెట్‌కు మరింత ఊపొచ్చింది.అలా అన్ని ప్రభుత్వాలు కూడాక్రీడాకారులను ప్రోత్సహించేలా నిర్ణయాలు ఉండాలి.

# మహిళల రక్షణకు పటిష్ట చర్యలు

## రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక దృష్టి -మహిళల రక్షణలో ముందున్న టీమ్స్

**హైదరాబాద్,మార్చి7(తెలంగాణ వీణ):**

ఇప్పుడు ఎక్కువగా సైబర్ క్రైమ్ ఫ్రాడ్ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్నాయి. కాబట్టి ప్రతి ఒక్క మహిళ కూడా జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే మా వాట్సాప్ నెంబర్ కి మెసేజ్ చేయండి... ఇప్పుడు మహిళలకు అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నారు. తెలంగాణలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశాక మంచి ఫలితాలు వస్తున్నాయి. మహిళలకు అండగా అవి బాగా పనిచేస్తున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా అనేక కార్యక్రమాలతో చైతన్యం చేపట్టారు. ఎపిలోనూ మహిళా శక్తి యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తామని హోంమంత్రి అనిత ప్రకటించారు. గతంతో పోలిస్తే మహిళల రోణ విషయంలో ప్రభుత్వం కఠినంగానే వ్యవహరిస్తోంది. అయితే దేశవ్యాప్తంగా ఒకే తరహా కఠిన చట్టాలు రావాలి. అప్పుడే ప్రజల్లో భయం నెలకొంటుంది. ఇకపోతే షీ టీమ్స్ ఏర్పాటు చేసినప్పుడు దీనిని బలోపేతం చేసి మహిళలకు అండగా నిలవడంలో ఐపిఎస్ అధికారి స్వాతి లక్రా కృషి ప్రశంసనీయం. సిటీ పోలీస్ తరపున షీటీమ్స్ బాగా పనిచేయడంతో అనేక రాష్ట్రాల్లో దీనిని విస్తరించారు. ఇదో రకంగా తెలంగాణ షీ టీమ్స్‌కు దక్కిన గౌరవంగా చూడాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు చేపట్టారు. షీటీమ్స్ ఏర్పడినందున వారి పాత్రను,కృషిని అభినందించాల్సిందే. ఎన్నో క్లిష్టమైన సమస్యలను, కేసులను పరిష్కరించడంతో పాటు..మహిళలకు తామున్నామన్న భరోసా ఇవ్వడంలో షీ టీమ్స్ విజయం సాధించాయి. డయల్ 100, మహిళా భద్రత, షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించారు. ఉమెన్ సేఫ్టీ విషయంలో అనేక చర్యలు తీసు కున్నారు. మహిళలను వేధించినా లేదా రేప్ కేసుల్లో నిందితులకు శిక్ష ఖరారు చేయించడంలో షీటీమ్స్ కీలక భూమిక పోషించాయి. యువతులు, మహిళలు ఇక నగరంలో నిర్భయంగా ఉండొచ్చన్న భరోసా దక్కడంలో ఈ టీమ్స్ బాగా కృషి చేస్తున్నాయి. వారికి అండగా, రక్షణగా 'షి' బృందాలను ఏర్పాటు చేసి వారి భద్రతకు తెలంగాణ ప్రభుత్వం ముందడుగేసింది. జగన్ హయాంలో మహిళల కోసం ప్రత్యేక పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసినా లితంలేకుండా పోయింది. ప్రధానంగా మహిళల పట్ల సమాజంలో మార్పు వస్తేనే ఇది సాధ్యం. బస్టాపులు, రైల్వేస్టేషన్లు, ఆటోస్టాండ్ల వద్ద, కళాశాలల వద్ద నిఘా వేస్తారు. మహిళలను వేధింపులకు గురి చేసిన వారిని తక్షణమే అదుపులోకి తీసుకుంటున్నారు. ఆపదలో ఉన్నప్పుడు వెంటనే 100కు ఫోన్ చేస్తే తక్షణ సాయం అందిస్తామని స్వాతిలక్రా మహిళలకు సూచించారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతూ షి బృందాలకు పట్టుబడిన వారు జాగ్రత్తగా ఉండకపోతే వారిపై క్రైమ్‌షీట్ తెరుస్తారు. ఆ వివరాలు అన్ని పోలీస్‌స్టేషన్లలో అందుబాటులో ఉండేలా సెంట్రల్ డేటాలో పొందుపరుస్తారు. ఈవ్‌టీజర్ల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తారు. చట్ట ప్రకారం శిక్షించడమే కాకుండా, మళ్లీ పట్టుబడితే నిర్భయ కేసును నమోదు చేస్తారు. ఈవ్‌టీజర్లపై నిర్భయంగా ఫిర్యాదు చేయొచ్చని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

# మహిళా అథ్లెట్లకు ప్రోత్సాం అవసరం

## క్రీడాకారులను ప్రోత్సహించే చర్యలు ముఖ్యం

**న్యూఢిల్లీ,మార్చి7(తెలంగాణ వీణ):**

భారత్ లాంటి విశాలమైన దేశంలో సవాళ్లు ఉన్నప్పటికీ, గ్రామాల స్థాయిలో క్రీడలకు సంబంధించి మౌలిక సదుపాయాలు మెరుగుపడితే మహిళా అథ్లెట్లు మరింత మంది ముందు కొచ్చే అవకాశం ఉంటుంది. మెరుగైన శిక్షణ, పోషకాహారం లాంటి కారణాలతో ఇప్పటికీ దేశంలో క్రీడలు పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతున్నాయని చాలామంది నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చెస్‌కు భారత్‌లో ఉండాల్సినంత ఆదరణ లేదని మహిళా చెస్ క్రీడాకారులు అభిప్రాయపడుతున్నారు. కామన్వెల్త్ గేమ్స్ తర్వాత దేశంలో క్రీడలకు సంబంధించి మౌలిక సదుపాయాలు చాలా మెరుగయ్యాయి. అయిన ప్పటికీ, అంతర్జాతీయ ప్రమాణాలతో పోల్చితే ఇంకా చాలా మెరుగవ్వాల్సి ఉంది. ఇప్పటికీ దేశంలో క్రికెట్‌దే ఆధిపత్యం. అయితే, క్రీడా అభిమానులు, మీడియా పురుషుల క్రికెట్ జట్టుకు ఇచ్చినంత ప్రాధాన్యత, మహిళల జట్టుకు ఇవ్వడంలేదు. క్రికెటర్లకు వచ్చినంత గుర్తింపు ప్రపంచ, ఏషియన్, కామన్వెల్త్ ఛాంపియన్లకు రావడంలేదు. ఖేలో ఇండియా గేమ్స్‌లో బాలికలు పతకాలు సాధిస్తున్నారు. షూటింగ్‌లో పలు అంతర్జాతీయ పతకాలు సాధించిన 17 ఏళ్ల రామ్ కిషన్ భాకెర్ తమకు పెద్దగా ప్రచారం రావడం లేదని అంటోంది. మాలావత్ పూర్ణ లాంటి వారెందరో పర్వతారోహణలో రాణించారు. దేశానికిపేరు తెచ్చారు. ఇలాంటి వారిని ప్రోత్సహించాలి. కొన్ని చిన్న గ్రామాల్లో ఆటల గురించి ఏమాత్రం అవగాహన ఉండదు. పోటీల గురించి కొంతమంది గ్రామీణులకు తెలియదు. కానీ, కాస్త దృష్టి పెడితే ఆ ఊళ్లలోనే మెరుగైన ఆటగాళ్లు దొరుకుతారు. మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలి.

# ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీ కావాలి

## అప్పడే క్రీడాకారులకు అవకాశాలు

హైదరాబాద్,మార్చి7(తెలంగాణ వీణ):

ఓట్ల కోసం పథకాలు కాకుండా క్రీడాకారులను ప్రోత్సహించేలా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలి. అందుకు క్రీడా పాలసీని ప్రకటించాలి. మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేసేందుకు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం కనీసం ఇప్పటి నుంచయినా ప్రయత్నించాలి. బాల్యంలోనే క్రీడాంశాలపై మక్కువ కల్పించి ప్రత్యేక స్పోర్ట్స్ స్కూళ్లను తెలవాలి. అందుకు ఎంత ఖర్చయినా వెరవకుండా ముందుకు సాగాలి. ఇవాళ ఇంట్లో ప్రతి మగపిల్లాడికి బ్యాట్ పట్టడం తప్ప మరో క్రీడ తెలియకుండా పోతోంది. క్రికెట్ మాత్రమే కాదు.. బ్యాడ్మింటన్ సహా అనేక ఆటలు ఉన్నా యన్న సంగతి ముందుగా తెలియ చెప్పాలి. మన ఒకప్పుడు హాకీ క్రికెట్ కంటే మిన్నగా అభిమానుల ఆదరణకు నోచుకుంది కానీ.. తర్వాత భారత జట్టు ప్రదర్శన లాగే దానికున్న ఆదరణా పడిపోయింది. అది మన జాతీయ క్రీడ అయినా దానిని పక్కన పెట్టేశాం. హాకీతో పాటు మిగతా ఆటలన్నీ కూడా ఉన్నా వాటిని ఆదరించుకోవడం లేదు. నిరాదరణ కారణంగానే కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, తదితర క్రీడలన్నీ కనుమరుగవుతున్నాయి. ప్రైవేట్ ప్రోత్సాహంతో సింధులాంటి వాళ్లు షటిల్ బ్యాడ్మింటన్ పట్టల మక్కువ పెంచుకోవడంతో ఇప్పుడు దీనికి ఆదరణ పెరగగలదు. గత కొన్నేళ్లలో బ్యాడ్మింటన్ అంచెలంచెలుగా ఎదిగి, ఆదరణ పెంచుకుని.. ఇప్పుడు దేశంలో లక్షల మంది ఆ ఆట ఆడేందుకు ముందుకొచ్చేలా.. కోట్ల మంది కీలక మ్యాచ్‌లను వీక్షించేలా చేయగలిగింది. ఇందులో పుల్లెల గోపీచంద్ పాత్ర అత్యంత కీలకం. బ్యాడ్మింటన్ బంగారు భవిష్యత్తుకు గట్టి పునాది వేశాడు గోపీచంద్. అతను నెలకొల్పిన అకాడమీ ఇప్పుడిప్పుడే వేళ్లూను కుంటోంది. దేశంలో బ్యాడ్మింటన్ ముఖచిత్రాన్నే మార్చేసిన ఘనత గోపీచంద్‌ది. ద్రోణాచార్య లాగా తర్ఫీదు ఇచ్చి మెరికల్లాంటి షటిలర్లను తయారు చేస్తున్నాడు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో బ్యాడ్మింటన్ గొప్ప పురోగతి సాధించింది. ఇప్పటికే ఆడేందుకు, చూసేందుకు మంచి ప్రత్యామ్నాయంగా మారిన బ్యాడ్మింటన్‌పై ఆసక్తి రెట్టింపవుతుందనడంలో సందేహం లేదు. అయితే ఈ స్ఫూర్తి కొనసాగాలంటే, మరిన్ని పతకాలు రావాలంటే ప్రభుత్వాల క్రీడా విధానాంలో మార్పుల రావాలి. కోచ్‌లను,క్రీడాకారులను ప్రోత్సహించాలి. అందుకే చైనా తరహాలో భారత్ ప్రభుత్వం కూడా క్రీడలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే విధంగా తయారవ్వాలి. సింధు మ్యాచ్‌లను చూసినప్పుడు కలిగిన అనుభూతి ఇప్పుడు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి నింపుతుందనడంలో సందేహం లేదు.

# అర్హులకు రేషన్‌కార్డులు ఇస్తాం

## : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ఖమ్మం,మార్చి7(తెలంగాణ వీణ):

అర్హులైన వారికి తప్పకుండా రేషన్ కార్డులు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని 15 నెలలు అయ్యిందని తెలిపారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇళ్లను ఇచ్చే కార్యక్రమం వారంలో ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం కొంత ఆలస్యమవుతుందని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందని విమర్శించారు. వాటన్నింటినీ గాడిన పెడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.



# బిజెపిలో మహిళలకు సముచిత గౌరవం

## సిఎం పదవి అలా వచ్చిందేనన్న రేఖాగుప్తా

న్యూఢిల్లీ,మార్చి7(తెలంగాణ వీణ):

బిజెపిలో మహిళలకు సముచిత గౌరవం ఉంటుందని, సిఎం పదవి తనకు అలా వచ్చిందేనన ఢిల్లీ సిఎం రేఖాగుప్తా అన్నారు. అందుకు తానెంతో గర్విస్తున్నానని అన్నారు. అనుభవం లేకపోయినా ఒకేసారి ఉన్నత పదవిని చేపట్టడం ఎలా ఉందని దిల్లీ సీఎం రేఖా గుప్తా కు ప్రశ్న ఎదురైంది. ఓ జాతీయమీడియా సంస్థతో మాట్లాడుతూ దానికి ఆమె తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. ఉర్దూ కవి రహత్ ఇందోరి రాసిన షాయరీని ప్రస్తావించారు. 'నేను కొమ్మల నుంచి రాలిపోయే ఆకును కాను.. ఎవరైనా ఆ తుపానుకు కాస్త చెప్పండి.. అదుపులో ఉండమని' అంటూ బదులిచ్చారు. 'ముఖ్యమంత్రిని కావడం నా కల కాదు. నా దారిలో నేను పని చేసుకుంటూ ముందుకెళ్లాను. ఈ పదవి లాటరీ కాదు. మన దేశంలో మహిళలపై ఉన్న గౌరవానికి ఇది చిహ్నం. మహిళలకు గుర్తింపు ఇవ్వాలనే సిద్ధాంతంతో సీఎంగా నన్ను నియమించినందుకు ప్రధాని మోదీ, పార్టీ నేతలకు కృతజ్ఞతలు. ఈ నిర్ణయం దేశ మహిళలకు మంచి సందేశాన్ని ఇస్తుంది' అని గుప్తా వెల్లడించారు. గత ప్రభుత్వాల పాలనలోని లోపాలను సరిదిద్దేందుకు, అవినీతిని పారదోలేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల విజయంతో రేఖా గుప్తా దిల్లీ సీఎంగా నియమితులయ్యారు. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆమెకు ఈ అవకాశం దక్కింది. సీఎంగా ఎన్నికైన వెంటనే ఆప్ విమర్శలు చేయడంతో ఆమె దీటుగా బదులిచ్చిన సంగతి తెలిసిందే. భాజపా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ దిల్లీ మాజీ సీఎం ఆతిశీ చేసిన విమర్శలను రేఖా గుప్తా (ఖీ÷ఖరజీ ఉబూబిజీ) తిప్పికొట్టారు. 'కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆప్ 13 ఏళ్లు దిల్లీని పాలించాయి. ఇన్నేళ్లపాటు మీరేం చేశారో చూసుకోకుండా.. అధికారంలోకి వచ్చి ఒక్కరోజు కూడా కానీ మాపై విమర్శలు చేస్తారా..?' అని దీటుగా బదులిచ్చారు.

# బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఇవ్వాలి

## ఈటలను వేధించి ఎందుకు బటయకు పంపారు

## బీసీలపై కవిత మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది : ఎంపీ రఘునందన్‌రావు

సిద్దిపేట,మార్చి7(తెలంగాణ వీణ):

రాజకీయ లబ్ధికోసం బీసీలపై ప్రేమ ఉన్నట్టు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతున్నారు.. తప్ప బీసీలకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీనేనని ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. కవితకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్‌తో మాట్లాడి పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీకి ఇప్పించాలని కవితకు సవాల్ విసిరారు. బీసీలకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శలు చేశారు. గజ్వేల్ పట్టణంలో శుక్రవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. శాసనసభలో పార్టీ ప్రతిపక్ష నాయకుడిని బీసీ నేతకు ఇవ్వండి. శాసన మండలిలో కూడా మరో బీసీ నేతకు ఇవ్వాలని ఛాలెంజ్ చేశారు. ఇచ్చిన నాలుగు మంత్రి పదవులు బీసీలకు ఎందుకు ఇవ్వరని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఈటెల రాజేందర్ బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు బీసీల్లో పెద్ద సామాజిక వర్గానికి చెందిన ఈటెలను మధ్యలోనే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేసీఆర్ కుటుంబానికి పదవులు కావాలి.. మరి



బీసీలకు పదవులు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ రోజు ఫామ్‌హౌస్ చర్చలో కేసీఆర్‌తో తాను చెప్పిన విషయంపై కవిత మాట్లాడాలని సవాల్ విసిరారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అవకాశం వస్తే బీజేపీలో ఒక మహిళకు ఇచ్చామని గుర్తుచేశారు. మొదటి ఐదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేని ఒకే ఒక కేబినెట్ ఈ దేశంలో ఏదైనా ఉంటే అది కేసీఆర్ కేబినెట్ అని విమర్శించారు. బీజేపీని విమర్శించే ముందుగా బీఆర్ఎస్ చేసిన తప్పులు సరిదిద్దుకోవాలని చెప్పారు. బీజేపీ వైపు వేలెత్తి చూపించే బదులు ముందుగా బీఆర్ఎస్ నేతలు తప్పులు సరిదిద్దు కోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు హితవు పలికారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి ప్రత్యేక చర్యలు

## మహిళలను వ్యాపారులను చేసేందుకు ప్రణాళికలు

## మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు : మంత్రి సీతక్క

హైదరాబాద్,మార్చి7(తెలంగాణ వీణ):

మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, అన్ని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అదానీ అంబానీలకు ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్స్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రెజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, విద్యార్థులు, సిబ్బంది, సెర్ప్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపీఎంలు హాజరయ్యారు. ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్‌ను సీతక్క ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు ప్రముఖులను మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది. భూగర్భం నుంచి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా



దినోత్సవం. మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు ఎమ్మెల్యేలు మంత్రులు ఐఏఎస్‌లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు.కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో ఆవలోకనం చేసుకోవాలి. మహిళలకు సమానత్వం, సమాన అవకాశాలు రావాలి. లింగ అంతరాలను తుంచితినే సమాజంలో సమానత్వం. శారీరకంగా మహిళలకు ఎన్నో ప్రతి కూలతలు ఉన్నాయి.వాటన్నిటినీ అధిగమించి మహిళలు మందంజ వేస్తున్నారు. మహిళల ప్రతికూలతలను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన జరగాలి' అని మంత్రి సీతక్క తెలిపారు. 'ఆదిశలో ప్రజా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. మహిళా అనుకూలంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. అనుభవజ్ఞులంతా సలహాలు సూచనలు చేస్తే, అనుగుణంగా నూతన విధానాన్ని రూపొందిస్తాం. లింగ సమానత్వాన్ని సాధించడంలో మహిళా సంఘాల పాత్ర గణనీయంగా ఉంది. మహిళా సంఘాలు మహిళలకు ఆర్థిక రక్షణతో పాటు సామాజిక భద్రత కల్పిస్తున్నాయి. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాలకు మించి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించాం. రూ. 20వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే.. రూ.22 వేల కోట్ల వరకు రుణ సౌకర్యం కల్పించాం. మహిళా తన కాళ్ల మీద తాను నిలబడాలి, రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో బలమైన శక్తిగా ఎదగాలి.రాజ్యాలు సొంతగా పాలన చేసేలా మహిళలు ఎదగాలి. మహిళలే అసలు సిసలు ఆర్థిక శాస్త్రవేత్తలు. పుస్తకాల ఆర్థిక శాస్త్రవేత్తలు ఎందరో ఉంటారు.. కానీ ఆచరణలో, కుటుంబ నిర్వహణలో మహిళలే అత్యున్నత ఆర్థికవేత్తలు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అతివలు అపూర్వ విజయాలు సాధిస్తున్నారు. మహిళా అభివృద్ధితోనే సమాజం ప్రగతి సాధిస్తుంది. వచ్చే మహిళా దినోత్సవం లోపు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రెండు మెట్లు ఎదిగేలా కృషిచేస్తాం" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు

## బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత

నల్లగొండ జిల్లా,మార్చి7(తెలంగాణ వీణ):

నల్లగొండ ప్రభుత్వ అస్పత్రిలో ఈ నెల 4వ తేదీన కిడ్నాప్‌కు గురైన బాలుడిని టూటౌన్ పోలీసులు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని టూటౌన్ పోలీసులకు మార్గదర్శనం చేస్తూ చేధిచారు. ఎస్పీ పవార్ తెలిపిన వివరాల ప్రకారం బాలుడి తల్లి, ఫిర్యాదుదారు అయిన షమీమున్నీసా గత మూడేళ్ల నుంచి తన భర్త మహ్మద్ అహ్మద్, తన ఇద్దరు పిల్లలు.. కొడుకు అబ్దుల్ రహ్మాన్ (3), కూతురు అలీన (5) లతో కలిసి కదు పేదరికంతో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నివాసం ఉంటున్నారు. ఆమె భర్త పెయింటింగ్ పనికి వెళ్తూ కుటుంబ అవసరాలు తీరుస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 4వ తేదీన సాయంత్రం 4 గంటలకు బాలుడు అబ్దుల్ రహ్మాన్ ఆసుపత్రి ఆవరణలో ఐస్ క్రీమ్ బండి దగ్గర ఆడుకుంటుండగా నార్కట్‌పల్లి మండలం మాంద్ర గ్రామానికి చెందిన రాపోలు సీతారాములు (40) ఆ బాలుడిని మచ్చిక చేసుకుని మాయమాటలు చెప్పి, కిడ్నాప్ చేసి తీసుకుపోయాడు. బాలుడు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు చుట్టు ప్రక్కల వెతికారు. అయినా ఆచూకీ లభించక పోవడంతో నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కిడ్నాప్ కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ నాగరాజు వెంటనే రంగంలోకి దిగారు. జిల్లా శరత్ చంద్ర పవార్ కూడా బాలుని ఆచూకీ కోసం ఆరు పోలీస్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ టూ టౌన్ సీఐ రాఘవరావు పర్యవేక్షణలో బాలుడి ఆచూకీ కనుగొన్నారు.

# ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

5 ఎమ్మెల్సీ స్థానాలకు 20వ తేదీన పోలింగ్

కాంగ్రెస్‌కు నాలుగు ఎమ్మెల్సీలు దక్కే అవకాశం

సామా రామ్మోహన్ రెడ్డికి ఇచ్చే అవకాశం



హైదరాబాద్,మార్చి7(తెలంగాణ వీణ):

ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మార్చి 29వ తేదీ నాటికి శాసన మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఈ స్థానాలు భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 20వ తేదీన పోలింగ్ జరుగనుంది. దీంతో ప్రధాన పార్టీల్లోని ఆశావహులు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు పొందేందుకు రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు లాబీయింగ్‌లు చేస్తున్నారు. ఈ 5 సీట్లలో కాంగ్రెస్‌కు 4 దక్కే అవకాశం ఉంది. 4 ఎమ్మెల్సీలు గెలిచే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల తాకిడీ ఎక్కువైంది. టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎమ్మెల్సీ రేసులో జీవన్ రెడ్డి, జగ్గారెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, జట్టి కుసుమ కుమార్, కుమార్ రావు, హర్కార వేణు గోపాల్ రావు, అంజన్ కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్, సునీతా రావు, సరితా యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా పార్టీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వరి ప్రయత్నాలు ఎలా ఉన్నా.. ఎమ్మెల్యే కోటాలో టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ కన్ఫామ్ అయినట్లు సమాచారం అందుతోంది. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా ఎదిగారు సామ. అడ్వకేట్‌గా, మీడియా స్పోక్స్‌పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో విధాలుగా సేవలు అందిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో సామ కృషి కూడా ఉందని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. బలమైన బీఆర్ఎస్ పార్టీ నేతలను తన వాగ్ధాటితో ఎదుర్కొని.. ప్రజల్లో నాటి ప్రభుత్వ తీరును, అరాచకాలను, అక్రమాలను ఎండగట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. యువ నాయకుడిగా.. నిత్యం ప్రజలతో మమేకమవుతూ వచ్చిన సామకు ఎమ్మెల్సీ ఇస్తే పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సారథ్యంలో పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. యువతకు అవకాశాలు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ మరింత బలపడే అవకాశం అధికంగా ఉంటుంది. అందుకే.. రాష్ట్రంలోనూ యువ నాయకులను పార్టీ ప్రోత్సహిస్తోంది. అందులోనూ సామా రామ్మోహన్ రెడ్డి చాలా నేర్పరి. బీఆర్ఎస్‌లోని అగ్ర నాయకులను సైతం ఎదుర్కొన్న రాజకీయ చతురత కలిగిన నాయకుడు. ఇలాంటి నాయకుడికి ఎమ్మెల్సీ ఇస్తే.. యువతకు మంచి సందేశం పంపినట్లు అవుతుందని పార్టీలోని యువ నాయకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గానే.. విపక్ష నాయకులను చెడుగుడు ఆడుకుంటున్న సామకు.. ఎమ్మెల్సీ ఇస్తే మరింత బలం చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. కష్ట సమయాల్లోనూ కాంగ్రెస్‌కు అండగా ఉంటూ.. కాంగ్రెస్ అధికారి ప్రతినిధిగా సేవలందించిన సామకే ఎమ్మెల్సీ ఇవ్వాలని పార్టీలోని యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సామకు ఎమ్మెల్సీ ఇస్తే.. పార్టీలో యువతను మరింత ప్రోత్సహించినట్లు అవుతుందని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి చేతకాకనే బీజేపీ నాయకులపై


# రేవంత్‌రెడ్డి ఆరోపణలు

హామీలు అమలు చేయడంలో రేవంత్ విఫలం

రాష్ట్ర బీజేపీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ నాగురావ్ నామాజీ

హైదరాబాద్,మార్చి7(తెలంగాణ వీణ):

ఎంతో ఆశతో కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లేసి గెలిపినందుకు సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి చేతకాక ప్రజలను తప్పుదారి పట్టించేందుకు బీజేపీ నాయకులపై ఆరోపనలు చేస్తున్నారని రాష్ట్ర బీజేపీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ నాగురావ్ నామాజీ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చకుండా రాష్ట్రంలోనే నంబర్‌వన్ చీటర్‌గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు 420 హామీలు ఇచ్చిన ఒక్క హామీ కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. అభివృద్ధి చేయడం చేతకాక కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదని అన్నారు. రాష్ట్రానికి కేంద్ర నిధులు లేకపోతే రాష్ట్ర అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేధావివర్గం ఉపాధ్యాయులు, పట్టభద్రులు బీజేపీకి పట్టం కట్టారని నాగురావ్ నామాజీ అన్నారు. ఈ తీర్పు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెంపపెట్టులా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డిది ఐరన్ లెగ్ అని ఆరోపించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా పాలమూరు ఎంపీగా బీజేపీ గెలిచిందని, రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహించిన మల్కాజ్‌గిరిలో బీజేపీ ఎంపీ గెలిచారని.. రేవంత్ రెడ్డి ప్రచారం చేసిన నిజామాబాద్-కరీంనగర్-మెదక్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల్లో బీజేపీ విజయం సాధించిందని తెలిపారు. టీడీపీలో కొనసాగిన రేవంత్ రెడ్డి తెలంగాణలో టీడీపీని భూస్థాపితం చేశాదని.. ఇప్పుడు కాంగ్రెస్‌లో కొనసాగుతూ దాన్ని కూడా భూస్థాపితం చేస్తాడేమో అని అనుమానం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని అన్నారు. నారాయణపేట పర్యటనలో భాగంగా ఆయనపై ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు తగవని అన్నారు. ముఖ్యమంత్రి ఎక్కడ కాలు మోపి ప్రచారం చేసినా అక్కడ బీజేపీ విజయం సాధిస్తుందని గుర్తుచేశారు.రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి నీటి బుడగల ఉందని నాగురావ్ నామాజీ అన్నారు. పదవిని కాపాడుకునేందుకు ఢిల్లీకి చక్కర్లుకొడుతున్నాడే తప్ప నిధులు తీసుకురావడానికి ఢిల్లీకి వెళ్లడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయిస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ నిధులు పక్కదారి పట్టిస్తున్నారని, కూలీలకు ఎందుకు డబ్బులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. గ్రామీణ సడక్ యువజన కింద ప్రతి పల్లెకు బీటీ రోడ్ వేసిన ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వానిదే అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తున్నది మోదీ కాదా అని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిద్ధాంతాల కోసం పనిచేసే బీజేపీని విమర్శిస్తే ఎమ్మెల్సీ ఫలితాలు మేధావులు ఇచ్చిన తీర్పు చెంప చెల్లుమనేలా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు అదే తీర్పును పునరావృతం చేస్తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని షాద్‌నగర్, జడ్చర్ల, గద్వాల్, మహబూబ్‌గర్ రైల్వే స్టేషన్లను విమానాశ్రయాల తరహాలో అభివృద్ధి చేస్తుందని నాగురావ్ నామాజీ తెలిపారు. వికారాబాద్ కృష్ణా రైల్వే లైన్ సర్వే పనులు పూర్తి కావడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. కేంద్రం నిధులు కేటాయించకుంటే రాష్ట్రంలో అభివృద్ధి మనుగడ లేకుండా పోతుందని తెలిపారు. అభివృద్ధికి అడ్డుపడుతున్నది కాంగ్రెస్ మంత్రులు కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర నిధులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నారని తెలిపారు. నారాయణపేటలో నిర్మిస్తున్న ఆసుపత్రి భవనానికి కేంద్రం 66 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి బీజేపీని విమర్శిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీజేపీని విమర్శించే ముందు రేవంత్ రెడ్డి తన స్థాయిని తెలుసుకోవాలని సూచించారు. పదవి ఆకాంక్షతో పూటకొక పార్టీ మారే రేవంత్ రెడ్డి బీజేపీని విమర్శించే స్థాయికి ఎదగలేదని అన్నారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే కేంద్ర నిధులపై చర్చకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో నారాయణపేట జిల్లా బిజెపి అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్, జిల్లా నాయకులు తిరుపతిరెడ్డి, భాస్కర్ రెడ్డి, మరికల్ మండల పార్టీ అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సమస్యలపై సిపిఎం పోరుబాట

## సైకిల్ యాత్రతో ప్రజలతో మమేకం

కాకినాడ,మార్చి7(తెలంగాణ వీణ):

స్థానిక సమస్యలపై సీపీఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్ వద్ద ప్రారంభమైంది. సీపీఎం నేతలు హరిబాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, ఎం.రాజశేఖర్, క్రాంతి, వి.రాజబాబు, రాజా, తదితరులు ఈ యాత్రలో పాల్గొన్నారు. కాకినాడ రూరల్ తూరంగి మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి, చోల్లంగి పేట, మట్లపాలెం తదితర ప్రాంతాల్లోని దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని భారాలు వేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దుయ్యబట్టారు. తొమ్మిది నెలల పాలనలో కూటమి ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచారని, అదానీ స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని విమర్శించారు. కాకినాడ రూరల్ తూరంగి మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి, చోల్లంగి పేట, మట్లపాలెం తదితర ప్రాంతాల్లోని దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీల సమస్యతో పాటు, త్రాగునీటి ఇబ్బందులను సిపిఎం బృందానికి స్థానికులు తెలియజేశారు. అనంతరం ఉపాధ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనికి తగిన వేతనాలు రావడం లేదని, పూర్తిస్థాయిలో ఉపాధి పనులు కల్పించడం లేదని ఈ సందర్భంగా పలువురు ఉపాధి కూలీలు సిపిఎం బృందం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. సైకిల్ యాత్ర బృందం మత్య్స కారులను కలుసుకోగా తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్స్య కారులకి తక్షణమే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు

జనసేన తరఫున నాగబాబు నామినేషన్-నాగబాబు

అభ్యర్థిత్వాన్ని సమర్థించిన లోకేశ్

అమరావతి,మార్చి7(తెలంగాణ వీణ):

ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన ప్రధాన కార్యదర్శి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేశ్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బలపరిచారు. రిటర్నింగ్ అధికారిణి వనితా రాణికి నాగబాబు తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ సహా ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ జనసేన పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా ఈ బాధ్యతను తీసుకొన్నారు. ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, ఆరణి శ్రీనివాసులు, లోకం నాగ మాధవి, పంచకర్ల రమేష్ బాబు, పత్సమట్ల ధర్మరాజు, సుందరపు విజయ్ కుమార్, అరవ శ్రీధర్, పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణలు సంతకాలు చేశారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా సంతకం చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక నామినేషన్‌లకు మార్చి 10 చివరి గడువు. ప్రభుత్వ సెలవు రోజులు మినహాయించి.. మిగిలిన ఏ రోజైనా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ శాసనసభ భవనంలో నామినేషన్‌లను స్వీకరిస్తారు.

శ్రీవిద్య చదువుకు కేటీఆర్ అండ..

# రెండేళ్ల ఫీజు చెల్లింపు

హైదరాబాద్,మార్చి7(తెలంగాణ వీణ):

సరైన పత్రాలు లేకపోవడం హైదరాబాద్ సనత్ నగర్ దాసారం బస్తీకి చెందిన మల్లెల శ్రీవిద్య అడ్మిషన్‌ను స్కూల్ యాజమాన్యం రద్దు చేసింది. బాగా చదువుకోవాలని ఆశపడ్డ శ్రీవిద్యకు ఆధార్ రూపంలో ఎదురైన సమస్య గురించి పత్రికలో వచ్చిన వార్తకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన కార్యాలయ సిబ్బందిని శ్రీవిద్య ఇంటికి పంపించి తల్లిదండ్రులతో మాట్లాడించారు. ఆధార్, బర్త్ సర్టిఫికేట్ ఇప్పించడంలో సహాయం చేస్తామన్నారు. ఇంతేకాదు శ్రీవిద్య తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న కేటీఆర్, ఆమె చదువు ఆగిపోవద్దనే ఉద్దేశంతో రెండు సంవత్సరాల స్కూల్ ఫీజును చెల్లించారు. భవిష్యత్తులో శ్రీ విద్య చదువుకు అయ్యే ఖర్చులను తానే భరిస్తానని చెప్పారు. కేటీఆర్ చొరవతో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి అవసరమైన సర్టిఫికెట్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.తమ సమస్య గురించి తెలుసుకుని శ్రీవిద్య జీవితానికి కొత్త వెలుగు అందించిన కేటీఆర్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పత్రికలో వార్త వచ్చిన తరువాత అధికారులు నామమాత్రంగానే స్పందించారని చెప్పారు. రెండు సంవత్సరాల ఫీజు ముందే కట్టడంతో పాటు భవిష్యత్తులోనే శ్రీవిద్య చదువుకు అయ్యే పూర్తి ఖర్చును భరిస్తానన్న కేటీఆర్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు.







# సునీల్ ఛెత్రి మళ్లీ వచ్చేస్తున్నాడు

## రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న ఫుట్‌బాల్ ఆటగాడు

భారత ఫుట్?బాల్ లెజెండరీ ప్లేయర్ సునీల్ ఛెత్రి తన రిటైర్మెంట్ నిర్ణయంపై యూ టర్న్ తీసుకున్నాడు. మళ్లీ జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు ప్రకటించాడు. ఫిఫా ఆధ్వర్యంలో ఈ నెలలో జరగనున్న అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఛెత్రి మళ్లీ బరిలోకి దిగనున్నాడు. ఈ మేరకు ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ సోషల్ మీడియాలో ప్రకటించింది. ఫిఫా ఆధ్వర్యంలో ఈనెలలో 'ఇంటర్నేషనల్ విండో' జరగనుంది. పలు టోర్నీల్లో క్వాలిఫై అవ్వడం కోసం దీన్ని నిర్వహిస్తారు. ఈ నెల 19న మాల్దీవులతో జరగనున్న ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత్ జట్టు ఆడనుంది. ఇక 2027లో జరగనున్న %ాఖీజ% ఆసియా కప్‌లో అర్హత సాధించేందుకు భారత జట్టు ఈనెల 25న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. కాగా, ఈ స్టార్ ఆటగాడు గతేడాది జూన్‌లో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికాడు. చివరిసారిగా 2024 ఫిఫా వరల్డ్?కప్? క్వాలిఫైయర్స్?లో జూన్ 6న కువైట్?తో జరిగిన మ్యాచ్?లో భారత్?కు ప్రాతినిధ్యం వహించాడు. ఇక ఆ తర్వాత ఇండియన్ సూపర్ లీగ్‌లో బెంగళూరు ఎఫ్‌సీ తరఫున ఆడుతున్నాడు. 19 ఏళ్ల పాటు జాతీయ జట్టుకు సుదీర్ఘంగా ఆడిన సునీల్ ఛెత్రి తన కెరీర్‌లో ఎన్ని అత్యుత్తమ రికార్డులు నమోదు చేశాడు. భారత్ తరఫున అత్యధిక గోల్స్ (95) చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఓవరాల్?గా ప్రపంచవ్యాప్తంగా అత్యధిక గోల్స్ చేసిన లిస్ట్?లో ఛెత్రి నాలుగో స్థానంలో ఉన్నాడు. అతడి కంటే ముందు ఈ జాబితాలో పోర్చుగల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో (128 గోల్స్, 205 మ్యాచ్?ల్లో) టాప్?లో ఉండగా, ఇరాన్ ప్లేయర్ అలీ దే (108 గోల్స్, 148 మ్యాచ్?ల్లో) రెండు, అర్జెంటినా స్టార్? లియోనల్ మెస్సీ (106, 180 మ్యాచ్?ల్లో) మూడో స్థానంలో ఉన్నారు.



# టీమిండియాకు బిగ్ షాక్

## గాయంతో ఇబ్బంది పడుతున్న హార్దిక్ పాండ్యా


## ఛాంపియన్స్ ట్రోఫీ తుది పోరులో ఆడేది అనుమానం!?

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. భారత జట్టు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా గాయంతో ఇబ్బంది పడుతున్నాడని సమాచారం. సెమీ ఫైనల్ ఆస్ట్రేలియాతో జరుగుతున్న మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా కాలుకు గాయమైంది. హార్దిక్ పాండ్యా పరుగు తీయడానికి ప్రయత్నిస్తూ గాయపడ్డాడు. కాలు బెణికినట్లు తెలుస్తోంది. దీంతో అతడు మైదానంలో కొంత ఇబ్బంది పడుతూ కనిపించాడు. బ్యాటింగ్ చేస్తున్న సమయంలో కూడా హార్దిక్ అసౌకర్యంగానే ఉన్నట్టు కనిపించింది. ఆ సమయంలోనే పాండ్యాకు గాయం కాకూడదని భారత అభిమానులు అందరూ దేవుడిని ప్రార్థించారు. అనుకున్నట్టుగానే పాండ్యా మైదానంలో నిలదొక్కుకోవడంతో భారత్ సెమీ ఫైనల్‌లో సంచలన విజయం పొందింది. అయితే పాండ్యాకు గాయమైందని.. ఇప్పుడు ఆ గాయం తీవ్రమైనది తెలుస్తోంది. దీంతో న్యూజిలాండ్‌తో జరిగే ఫైనల్ మ్యాచ్‌కు హార్దిక్ దూరం కావాల్సి ఉంటుంది. గతంలో హార్దిక్ చీలమండ గాయంతో బాధపడ్డాడు. ఇప్పుడు అది మళ్లీ తిరగబెడుతుందేమో అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. హార్దిక్ గాయంపై జట్టు యాజమాన్యం ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో అతడు ఛాంపియన్స్ ట్రోఫీ తుది పోరులో ఉంటాడా లేదా అన్నది ఇప్పుడు అనుమానంగా మారింది. వరుసగా నాలుగు మ్యాచ్‌లు గెలిచిన భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్‌లో టీమిండియా విజయం సాధించడంతో ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో ఫైనల్‌కు చేరుకుంది. మరోవైపు హోరాహోరీగా జరిగిన రెండో సెమీ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది.

# ఐపీఎల్ టికెట్ల విక్రయాలు ప్రారంభం..

## ఈనెల 22 నుంచి ఐపీఎల్ ప్రారంభం

ఐపీఎల్ జోష్ ప్రారంభమైంది. ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే మెగా టోర్నీ కోసం టికెట్ల అమ్మకాలు కూడా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి టికెట్లు అమ్మకాలు స్టార్ట్ చేసినట్లు సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం తెలిపింది. జొమాటో కు చెందిన డిస్ట్రిక్ట్ యాప్ లో ఈ టికెట్లను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంది. ప్రతి రెండు టికెట్లకుగాను ఒక జెర్సీని బహుమతిగా ఇవ్వనుంది. గత కొంతకాలంగా ఈ స్ట్రేటజీని ఫ్రాంచైజీ ఫాలో అవుతోంది. ఆన్ లైన్ లో టికెట్లు అమ్మకాలు జరుపుతుండగా, వీటిని ఫిజికల్ గా ఎక్కడ తీసుకోవాలో ఫ్రాంచైజీ తెలుపలేదు. దీనిపై కాస్త గందరగోళం నెలకొంది. అయితే త్వరలోనే దీనిపై స్పష్టత రానుందని తెలుస్తోంది. ఇక హైదరాబాద్ లో ఈనెల 23న రాజస్థాన్ రాయల్స్ తో తొలి మ్యాచ్ ను ఆడనుంది. అలాగే 27న లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడనుంది. ఈ రెండు మ్యాచ్ లకు సంబంధించిన టికెట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు ఫ్రాంచైజీ పేర్కొంది. ఇక గతేడాది రన్నరప్ సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ బైడెన్ కార్స్ స్థానంలో వియాన్ ముల్డర్ ను జట్టులోకి తీసుకుంది. తను గాయపడటంతో ఈ మార్పు చేసినట్లు తాజాగా ఒక ప్రకటనలో ఫ్రాంచైజీ యాజమాన్యం తెలిపింది. ముల్డర్ సౌతాఫ్రికాకు మూడు





ఫార్మాట్లలో ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. 18 టెస్టులు, 25 వన్డేలు, 11 టీ20లు ఆడిన అనుభవం ముల్డర్ సొంతం. ఇక బుధవారం న్యూజిలాండ్ తో జరిగిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సెమీస్ లో ముల్డర్ ఆడాడు. అతడిని రూ.75 లక్షలకు సన్ రైజర్స్ కొనుగోలు చేసింది. ఈసారి సన్ రైజర్స్ మరింత బలంగా మారింది. ఇషాన్ కిషన్, మహ్మద్ షమీ, అభినవ్ మనోహర్ లాంటి ఆటగాళ్లతో పటిష్టంగా ఉంది. దానికి తోడు ముల్డర్ లాంటి ఆల్ రౌండర్ తోడయ్యాడు. ఇక లీగ్ షెడ్యూల్ తో పాటు నాకౌట్ మ్యాచ్ లను కూడా ఈసారి ప్రకటించారు. మే 20న క్వాలిఫయర్ -1, 21న ఎలిమినేటర్ మ్యాచ్ లు హైదరాబాద్ లో జరుగుతాయి. మే 23న క్వాలిఫయర్-2, మే-25న ఫైనల్ మ్యాచ్ లు ఈడెన్ గార్డెన్స్ జరుగుతాయి. ఇక సన్ రైజర్స్ హైదరాబద్ జట్టు విషయానికొస్తే తొలి మ్యాచ్ ను మార్చి 23న రాజస్థాన్ రాయల్స్ జట్టుతో ఆడనుంది. సొంతగడ్డపై ఏడు, వేరే జట్ల వేదికలపై ఏడు మ్యాచ్ లను ఆడుతుంది. సొంతగడ్డపై రాజస్థాన్ తో పాటు లక్నో సూపర్ జెయింట్స్ (మార్చి 27న), గుజరాత్ టైటాన్స్ (ఏప్రిల్ 6), పంజాబ్ కింగ్స్ (ఏప్రిల్ 12), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 23), ఢిల్లీ క్యాపిటల్స్ (మే 5), కోల్ కతా నైట్ రైడర్స్ (మే 10న)తో ఆడుతుంది.

# ప్లే ఆఫ్స్ రేసులోనే ముంబై..

## యూపీపై విజయంతో ఆశలు సజీవం

డబ్ల్యూపీఎల్ లో ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ కు చేరువగా వచ్చింది. గురువారం లక్నో ల జరిగిన లీగ్ మ్యాచ్ లో ఆరు వికెట్ల తేడాతో ఆతిథ్య యూపీ వారియర్జ్ పై ఘన విజయం సాధించింది. ఈ విజయంతో పట్టికలో రెండోస్థానానికి ఎగబాకిన ముంబై.. మరోసారి ప్లే ఆఫ్స్ కు వెళ్లేందుకు మార్గం సుగమం చేసుకుంది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట బ్యాటింగ్ చేసిన యూపీ.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల కు 150 పరుగులు చేసింది. ఓపెనర్ జార్జ్ వాల్ స్టన్నింగ్ ఫిఫ్టీ (33 బంతుల్లో 55, 12 ఫోర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచింది. అమెలియా కెర్ పాంచ్ పటాకా (5-32) తో సత్తా చాటింది. ఛేదనను 18.3 ఓవర్లలో నాలుగు వికెట్లకు 153 పరుగులు సాధించింది. ఓపెనర్ హేలీ మథ్యూస్ (46 బంతుల్లో 68, 8 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధ సెంచరీతో ఆకట్టుకుంది. గ్రేస్ హారిస్ కు రెండు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో యూపీ దాదాపుగా టోర్నీ నుంచి నిష్క్రమించినట్లే. శుక్రవారం జరిగే మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తో గుజరాత్ జెయింట్స్ తలపడతారు. హేలీ మథ్యూస్ కే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూపీకి ఓపెనర్లు హారిస్ (28), వాల్ కు అద్భుతమైన ఆరంభాన్నిచ్చారు. ముంబై బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ జంట.. వేగంగాపరుగులు సాధిస్తూ, స్కోరు బోర్డును పరుగులెత్తించింది. తొలి వికెట్ కు 74 పరుగులు జత కావడంతో యూపీ భారీ స్కోరు సాధిస్తుందని పించింది. అయితే ఆ తర్వాత మిడిలార్డర్ బ్యాటర్లు విఫలమయ్యారు. దీంతో శుభారంభం వృథా అయ్యింది. మధ్యలో కెప్టెన్ దీప్తి శర్మ (27) కాస్త పోరాటం చేయడంతో యూపీ సవాలు విసరగలిగే స్కోరును సాధించింది. చివర్లో సోఫీ ఎకిల్ స్టోన్ (16) చిన్న క్యామియో ఆడింది. మిగతా బౌలర్లలో హేలీ మథ్యూస్ కు రెండు, నాట్ స్కివర్ బ్రంట్, పరుణిక సిసోడియాకు తలో వికెట్ దక్కింది. ఇక ఛేజింగ్ లో హేలీ జోరును చూపించింది. ఆరంభం నుంచే ప్రత్యర్థి బౌలర్లు ఎదురు దాడికి దిగి, స్కోరు బోర్డును పరుగులెత్తించింది. అమెలియా (10) విఫలమైనా, బ్రంట్ (37) తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పింది. వీరిద్దరూ రెండో వికెట్ కు 92 పరుగులు జోడించడంతో ముంబై చేతిలోకి మ్యాచ్ వచ్చింది. ఈ క్రమంలో 35 బంతుల్లోనే ఫిఫ్టీ చేసుకుంది. అయితే చివర్లో త్వరగా మ్యాచ్ ముగించాలనే తొందరలో తను ఔటయ్యింది. ఆఖర్లో కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (4) విఫలమైనా, అమన్ జ్యోత్ కౌర్ (12 నాటౌట్), యాస్తికా భాటియా (10 నాటౌట్) అజేయంగా నిలిచి జట్టును విజయ తీరాలకు చేర్చారు. మిగతా బౌలర్లలో క్రాంతి గౌడ్, చినెల్ హెన్రీకి తలో వికెట్ దక్కింది. తాజా మ్యాచ్ తర్వాత బ్రంట్ కు ఆరెంజ్ క్యాప్, అమెలియాకు పర్పుల్ క్యాప్ లభించింది.

# రోహిత్ వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేయాలి

## ఇలాంటి ఆటతీరు ప్రదర్శించడం సరికాదు

## దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్

భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ కొంతకాలంగా డిఫరెంట్ అప్రోచ్ ఫాలో అవతున్న సంగతి తెలిసింది. ప్రత్యర్థి ఎవరైనా, ఏ గేమ్ అయినా, ధాటిగా బ్యాటింగ్ చేసి జట్టుకు ఫ్లైయింగ్ స్టార్ట్ ఇస్తున్నాడు. అయితే దీని వల్ల చాలాకాలంగా తను 20- 40 పరుగుల మధ్యే ఔటవుతున్నాడు. తాజాగా హెడ్ కోచ్ గౌతం గంభీర్ కూడా దీన్ని సమర్థించాడు. రోహిత్ అందించే స్టార్ట్ తమకెంతో అవసరమని వ్యాఖ్యానించాడు. తన నుంచి ఇలాంటి ఇన్నింగ్సే కోరుకుంటున్నాట్లు పేర్కొన్నాడు. అయితే తాజాగా దీనిని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ తప్పుబట్టాడు. రోహిత్ ఇలాంటి ఆటతీరు ప్రదర్శించడం సరికాదని, తను వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేస్తే జట్టుకే మంచిదని వ్యాఖ్యానించాడు. ఏ బ్యాటర్ కైనా, 25- 30 పరుగులు చేస్తే ఆనందంగా ఉండదని, వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేసి పరుగులు భారీగా సాధించాలని ఉంటుందని పేర్కొన్నాడు. రోహిత్ చాలా ప్రతిభావంతుడైన ప్లేయరని, అతడు ఎక్కువ సేపు క్రీజులో ఉంటే మ్యాచ్ ను ప్రత్యర్థి నుంచి దూరం చేస్తాడని గావస్కర్ గుర్తు చేశాడు. 25 ఓవర్లపాటు బ్యాటింగ్ చేస్తే ఇండియా కచ్చితంగా 180-200 పరుగులు చేస్తుందని, అప్పటికి ఒకట్రెండు వికెట్లు కోల్పోయినా, తర్వాత బ్యాటర్ల సహకారంతో ఇండియా 350 పరుగుల మార్కును ఈజీగా చేరుకోగలదని పేర్కొన్నాడు. అలా చేస్తే టీమిండియాకి తిరుగుండదని వ్యాఖ్యానించాడు. రోహిత్ దగ్గర చాలా షాట్లు ఉన్నాయని, మిగతా బ్యాటర్ల కంటే బంతిని బాగా టైమ్ చేయగల సామర్థ్యం అతని సొంతమని ప్రశంసించాడు. అలాంటి బ్యాటర్ ఎక్కువ సేపు బ్యాటింగ్ చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించాడు. చాలా తక్కువ పరుగులకే ఎక్కువ సార్లు ఔటవడం రోహిత్ కు కూడా నచ్చబోదని గావస్కర్ పేర్కొన్నాడు. ఏ బ్యాటర్ అయినా సుదీర్ఘంగా బ్యాటింగ్ చేయడానికి మొగ్గు చూపుతాడని, అనవసర దూకుడు కన్నా వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేస్తేనే వన్డేల్లో భారీ స్కోర్లు సాధించవచ్చని పేర్కొన్నాడు. మరోవైప వన్డేల్లో సుదీర్ఘమైన బ్యాటింగ్ చేయగల సత్తా రోహిత్ కు ఉంది. వన్డేల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు 264 పరుగుల రికార్డు రోహిత్ పేరిటే ఉంది. అలాగే మూడు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక ప్లేయర్ గా రోహిత్ రికార్డులకెక్కాడు. దీంతో రోహిత్ సుదీర్ఘంగా బ్యాటింగ్ చేసి, సెంచరీలు సాధించాలని అతని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్న భారత్.. లీగ్ దశతోపాటు సెమీస్ లోనూ అజేయంగా నిలిచి, ఫైనల్ కు చేరుకుంది. ఆదివారం జరిగే ఫైనల్లో మాజీ చాంపియన్ న్యూజిలాండ్ ను తలపడనుంది. ఇక ఇప్పటివరకు జరిగిన రెండు ఐసీసీ ఫైనల్స్ లోనూ కివీస్ చేతిలో భారత్ ఓడిపోయింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీ, 2023 ఐసీసీ వరల్డ్ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్స్ లోనూ ఇండియా ఓడిపోయింది. ఆదివారం జరిగే మ్యాచ్ లో గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోంది.



# కంఫర్ట్ లేదన్న ఫొటోలు తీస్తారా..?

## జర్నలిస్టులపై రుక్సార్ ధిల్లాన్ ఆగ్రహం



టాలీవుడ్ యువ నటి రుక్సార్ ధిల్లాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కన్నడ చిత్రం "రన్ ఆంటోని"తో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఈ భామ.. తెలుగులో 'ఆకతాయి' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా బ్రేక్ ఇవ్వకపోగా.. నాని నటించిన 'కృష్ణార్జున యుద్ధం' సినిమాలో హీరోయిన్‌గా నటించి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా, ఆమె నటనకు విమర్శకుల నుండి సానుకూల స్పందనలు లభించాయి. అనంతరం 'ఏబీసీడీ', 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది ఈ భామ. అయితే రుక్సార్ ధిల్లాన్ నటిస్తున్న తాజా చిత్రం దిల్ రూబా. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటిస్తుండగా.. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ చెప్పినా కూడా ఫోటోలు తీస్తారా? అంటూ జర్నలిస్ట్‌లను ప్రశ్నించింది. ప్రేమతో కూడా చెప్పాను ఫొటోలు తీయవద్దు నేను కంఫర్ట్‌గా లేనని అయిన కూడా వినట్లేదు. నేను పేర్లు చెప్పలేను కానీ ఇంకోసారి ఇలా చేయకండంటూ" రుక్సార్ చెప్పుకోచ్చింది.

# అంచం అప్సరసే..

## వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో అదరగొడుతున్న సోనమ్‌కపూర్



ఈ మధ్య హీరోయిన్స్ సోషల్ మీడియలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తమ అభిమానులతో ముచ్చటిస్తున్నారు. అంతే కాకుండా ఎప్పటికప్పుడు తన ఫ్యాన్స్ కు వరస ఫొటోషూట్స్‌తో మంచి కిక్కి ఇస్తున్నారు. ఈ క్రమలోనే బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కపూర్ కూడా తన అందచందాలతో ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో తన అందాలతో మతిపొగొడుతుంది. మరి వాటిపై ఓ లుక్ వేద్దాం పదండి! బాలీవుడ్ బ్యూటీ సీనియర్ స్టార్ హీరోయిన్, సోనమ్ కపూర్ గురించి, ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 2007లో సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన సావరియా అనే సినిమా ద్వారా బాలీవుడ్ వెండితెరపైకి అడుగు పెట్టింది ఈ ముద్దుగుమ్మ. అనిల్ కపూర్ కుమార్తె అయిన ఈ బ్యూటీ అనతి కాలంలోనే వరసగా సినిమాలు చేస్తూ, స్టార్ స్టేటస్ అందుకుంది. తన నటన, అందంతో మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తన అందంతో కుర్రకారును మాయ చేస్తుంటుంది. వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో సోనమ్ కపూర్ అదిరిపోయిందంటూ తన ఫ్యాన్స్ నెట్టింట కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. కాగా, మీరు కూడా ఈఫొటోస్ పై ఓ లుక్ వేయండి మరి.



# అందాల భామ శృతి హాసన్

అందాల ముద్దుగుమ్మ స్టార్ సీనియర్ హీరో కుమార్తె శృతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అనగనగా ఓ ధీరుడు సినిమాతో చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ, అనతికాలంలోనే స్టార్ స్టేటస్ అందుకుంది. ఈ మూవీ తర్వాత శృతిహాసన్ చేసిన ప్రతీ సినిమా హిట్ అందుకుంది. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి ఆఫర్‌ను అందిపుచ్చుకొని, స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌నే షేక్ చేసింది ఈ బ్యూటీ. ఇక రీసెంట్‌గా ప్రభాస్ సలార్ మూవీలో నటించి పాన్ ఇండియా స్టార్ అయిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు నాలుగు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వరస ఫొటో షూట్స్‌తో తన అభిమానుల మనసు దోచేస్తుంటుంది. తాజాగా ఈ చిన్నది రెడ్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో కుర్రకారుకు విందు భోజనం పెట్టింది. ఎప్పుడూ, ఎక్కువగా బ్లాక్ డ్రెస్‌లో కనిపించే ఈ బ్యూటీ.తాజాగా రెడ్ కలర్ డ్రెస్‌లో పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. అందులో శృతిహాసన్ చాలా అందంగా కనిపించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక నటనతోనే కాకుండా శృతిహాసన్ సింగర్‌గా కూడా తన సత్తాచాటుతోంది. చాలా సినిమాల్లో ఈ బ్యూటీ పాటలు పాడి, తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.

# దిల్‌రుబాకు మీ మాజీ ప్రేయసితో వెళ్లకండి : కిరణ్ అబ్బవరం



'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నటుడు కిరణ్ అబ్బవరం మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా'. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మార్చి 14, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా విడుదలకు వారం కూడా లేకపోవడంతో తాజాగా చిత్రబృందం ట్రైలర్ వేడుకను నిర్వహించింది. ఈ వేడుకలో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "దిల్ రూబా సినిమాకి వీలైతే మీ లవర్‌తో, కొద్దిగా కష్టంగా ఉంటుంది కానీ మీ ఎక్స్‌తో సినిమాకి వెళ్ళండి. బయటికి వచ్చేటప్పుడు మీరు మీ లవర్, మీ ఎక్స్ ముగ్గురూ చాలా హ్యాపీగా ఫ్రెండ్‌షిప్‌తో బయటికి వస్తారు అంటూ చెప్పుకోచ్చాడు. ఎక్స్ మీద మనకు ప్రేమ పోవచ్చు కానీ ఫ్రెండ్‌షిప్ అలానే ఉంటుంది. అందుకే ఈ సినిమాను వారితో కలిసి చూడండి అంటూ" చెప్పుకోచ్చాడు. అయితే కిరణ్ కామెంట్లపై నెటిజన్లు వింతంగా స్పందిస్తున్నారు. మా ఎక్స్ భర్తను కిరణ్ ఒప్పిస్తాడా అంటూ కామెంట్లు పెడుతున్నారు.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written